# ఇదా లోకం : :

రచన:
"మెడికో సత్య"

సుబ్బారావుకి కాళ్లు లాగుతున్నాయి. రెండు గంటల నుంచీ అట్లా నిలబడే వున్నాడు. భూషణంగారి వరండాలో కూర్చోటానికి చోటు లేక కాదు. అదంతే! అర్హత లేదనీ. అతను కూడా అందరి లాంటి మనిషే. పైగా బంధువులు కూడా! అందులో లేశ మాత్రమూ సందేహం లేదు. అయినా అవి రెండూ చాలవు - మున్సిపల్ చైర్మన్ భూషణంగారి వరండాలో కూర్చోవాలంటే. వేరే రకాల అర్హతలుండాలి. పెద్ద (!!) వాళ్ళని పిలువబడు తున్న వారు నేటికి నిలబడిస్తారో తెలియని వారు కాదను కుంటాను నా పాఠక మహాశయులు.

"మోతీ! మోతీ! తినమ్మా! అమ్మవుకదూ!!" భూషణంగారి చిన్నల్లాయి పెంపుడు కుక్కను బిస్కట్లు తినమని బతిమాలుతున్నాడు. అదేమో తెగ నీల్గుతుంది. ఖరీదైన బిస్కట్లే అవి. అయితే మాత్రం - కడుపు నిండిన బేర మాట!! ఆ దృశ్యం చూసిన సుబ్బారావు మనసులో ఒంటి పూట భోజనాలతో యెముకల గూళ్ళల్లే మిగిలిన తన పిల్లలు మెదిలేరు. కళ్ళ నీళ్ళ పర్యంతం అయింది మరి ఆ దృశ్యం చూడజాలని సుబ్బారావు తన దృష్టిని యింటి ముంగిట వున్న పూల తోటవైపు మరల్చాడు.

కొన్ని కొన్ని దృశ్యాల్ని రోజూ చూస్తూనే వుంటాం. ఎప్పుడూ పనికట్టుకుని వాటి గురించి ఆలోచించం. ఒక్కోసారి అలాంటి వాటి గురించి ఆలోచించటం జరుగుతుంది.

---

ఊహించని సంఘటనేమో తాయారు కూడా గాభరా పడింది. తాయారు రెండు పళ్ళ మధ్య సుబ్బారావు ముక్కు తొక్కు ఊడిపోయి చిక్కు పడ్డది. తాయారు ఎర్ర తడుముకుంది సుబ్బారావు ముక్కు తడుముకున్నాడు. వేలి ప్రేళ్ళకు రక్తపు మరకలు చూసి ఆగ్రహం పట్టలేక పోయాడు. కాని తాయారునేం చెయ్యలేక పోయాడు సుబ్బారావు. పాపం సుబ్బారావు ముక్కు అనుకోని ఏక్సిడెంట్‌కు గురి అయ్యేందుకు బాధ పడింది. తాయారు ది గ్రేట్ పైపాప్ మిస్టర్ సుబ్రావ్.

ఆ క్షణంలో మనసు ప్రయాణం గమ్య రహితమైనది. ఆలోచనా వాహినికొక కట్ట వుండదు. తిరిగి తిరిగి అలిసి వాస్తవానికి చేరినప్పుడు మనసులో తీరని వెలితి తెల తెల్లంగా కనపడుతూ మనల్ని వెక్కిరిస్తూంటుంది. ఊహా శక్తి మెండుగా ఉన్నవాడు మరింత ఆలోచించి, దుఃఖాన పాల్లు బాధపడవల్సి వుంటుంది.

తోటలో రకరకాల పూల మొక్కలున్నాయ్. ఒక్క ప్రక్క పూర్తిగా గులాబీలు. పూర్వం "గులాబీ రంగు" అంటే ఒక్కటే. ఇప్పుడు అన్ని రంగుల్లోనూ గులాబీలు వస్తున్నాయి. కనుక "గులాబీకి ఒక రంగు" అంటూ లేకుండా పోయింది! తోటమాలి నీళ్ళు పోస్తున్నాడు ప్రతి మొక్కకీ. మండు వేసవికాలంలో కూడా నిండుగా పచ్చని ఆకులతో కళ కళ లాడుతున్నాయి మొక్కలు. వాటిని చూసిన వారికి ఆ క్షణంలో ఎంతో సంతోషం, సంతృప్తి కల్గుతాయి. కాని ఆకలితో కడుపు మండుతోన్న సుబ్బారావు ఆ అందచందాల్ని ఆస్వాదించే స్థితిలో లేడు. అతని ఆలోచన మరో రకంగా వుంది.

పూరి గుడిసెల్లో మానవ జన్మకంటే, 'వున్న'వారింట్లో కుక్కగా పెరగటం అదృష్టం. లేదంటే కనీసం, ఆ పెరట్లో పూల మొక్కగానయినా జీవించాలి. అన్నింటిలోనూ మానవ జన్మ ఉత్కృష్టమయినదని అంటూంటారందరూ. ఉన్నవారికది. లేని వారికి ఆ దుర్భర జీవిత కాలంలో యే ఒక్క రోజూ కలుగదు! అందులో అతని తప్పేమీలేదు. ప్రతి వ్యక్తీ పరిస్థితుల చేతుల్లో కీలు బొమ్మ! కాలం కల్సి వస్తే కల్లు కనపడవు - అహంతో లేకుంటే కాళ్లు కదలవ్! సృష్టిలో అతి విచిత్రమైన వస్తువు మనిషేనంటే అతిశయోక్తి కాదేమో!

"అయ్యగారు తమర్ని రామంటున్నారండి."

ఆలోచనల్ని, పైకు జోళ్ళని వరండాలో విడిచి, విశాలమైన రాజదర్బారు లాంటి హాల్లోకి ప్రవేశించాడు సుబ్బారావు.

"నమస్కారాలండి" చేతులు కట్టుకుని కొంచెం దూరంలో నిలబడ్డాడు సుబ్బారావు.

'నమస్కారం' అంటే చాలదూ!! భూషణంగారికి చాలదు! ఆహ్వానంలో శక్తి యెక్కువని వచ్చి నమ్మకం. మోకాళ్ళ దాటి వంగవురాని భూషణంగారికి అయితే మరి వస్తు వారికి అయిన నమ్మకాల్ని వదిలి తీసుకోవాల్సిన అగత్యం యేముంటైనా వుంది.

"రావోయ్! రా! యేవిటి విశేషాలు!!" పిల్లికి చెలగాటం, ఎలుక్కి ప్రాణ సంకటం అన్నట్లుంది. భూషణం గారి ప్రశ్నలు సుబ్బారావుకి అంతగా రుచించ లేదు. మౌనాన్ని పాటించటంలో గట్టి నమ్మకమున్న సుబ్బారావు తల వంచుకుని మాట్లాడకుండా నిలబడ్డాడు.

"యేవోయ్ పంతులూ! అలా బెల్లం కొట్టిన రాయిలా నిలబడిపోయావ్ మాటా మంత్రి లేకుండా! నాతో యేమైనా పనుందా!" యెంత లౌక్యం! పని లేకపోతే యెవరైనా అన్ని గంటలు కాసుక్కూచుంటారా!!

"అవునండి. య్...య్..." నీళ్ళు నములుతున్నాడు సుబ్బారావు.

"సుబ్బారావూ, నీ కసలు ఆ హెడ్మాష్టరి గిరీ వేయించిం దెవరు! నేను అవునా!"

ఉద్యోగం వేయించినందుకు ప్రతి నెలా గ్రాంటయిన జీతంలో సగం స్వాహా చేస్తూనే వున్నారు. స్కూలు తనది. ఎదురు చెప్తే మొదటికే మోసం. రెండు నెల్లకి మొత్తం జీతమంతా యెగనామం పెడ్తుంటే మరీ బాధగా వుంది సుబ్బారావుకి.

"అవునండి." సుబ్బారావు వినయం తారస్థాయి నందుకుని మూర్ఖత్వంగా మారి తక్కువ వూరుకుంది.

"మరి ఆ మాత్రం విశ్వాసం నీలో యే కోశానా వున్నట్లు కన్పించటేం! పని జరిగే వరకూ గాలి పీల్చుకో నివ్వరుగదా! యాదేవన్నా నే తింటున్నానా! ఆ ఆఫీసర్ గాళ్ళే మేకాన తగలేస్తున్నా! ఛ! ఛ! నీతి, నిజాయితీ లేదు ఈ లోకంలో. అంతా కల్మషం. కుళ్ళు!!" భూషణంగారి ముఖం కందగడ్డయింది. కావాలనుకున్నప్పుడు వెంటనే నటిస్తుందా ముఖం. ఉద్ధరించటానికి కూడా అర్హతలేని మనిషి. "నీతి", "నిజాయితీ"ల గురించి ఉపన్యాసం యిస్తుంటే సుబ్బారావుకి బాధ బదులు నవ్వొచ్చింది. దానిలో విషాదమూ వుంది. ఈ భావాలు అతని మనసుకే పరిమితం. పేదవాడి భావాలు పెదాలు దాటితే బ్రతుక్కే చేటు!! వాటిని లోపలే దాచుకోవాలి.

"నా ఉద్దేశ్యం అది కాదండి."

"కాకపోతే మరేవిటో అఘోరించు." ముడి వేసిన కనుబొమ్మల నట్లాగే వుంచి అన్నారు భూషణంగారు.

అవసరమైన విషయం గురించి చెప్పాల్సి వచ్చినప్పుడు తెమలాడితే అడిగే వాడికే నష్టం. యేమయినా సరే ధైర్యంగా చెప్పేయాలని నిర్ణయించుకున్నాడు సుబ్బారావు.

"మా లేబర్ పేటలో మంచి నీటికి యెన్ని కష్టాలు పడుతున్నామో మీకు బాగా తెల్సు. ఎన్నికల్లో నేను మీ తరపున పని చేశాను. మీరు చేసిన వాగ్దానాలే నా పేట ప్రజలకి నచ్చచెప్పి, మీ అభ్యర్థిని గెలిపించారు. ఈ నాల్గు సంవత్సరాల కాలంలో మా పేట అభివృద్ధి యెలా వుందో మా కంటే మీకే బాగా తెల్సు! మిగతా విషయాలు ఎలా వున్నా మంచి నీటి........"

"అయితే యిప్పుడేవంటావ్!! గోదావరిని మీ పేటకి మళ్ళించ మంటావా!!"

సుబ్బారావు మనసు చివుక్కుమంది. చేసిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలని ప్రయత్నించే రాజకీయ నాయకులు అరుదని తెల్సు సుబ్బారావుకి. కాని యింతగా అంచనా వేయలేక పోయాడు.

"యే పనీ చేయించక పోయినా నాల్గు గొట్టపు బావులయినా కొట్టించమని మా వాళ్ళంతా గొల పెడుతున్నారండి." సుబ్బారావు మాటల్లో కొంత సహనం వచ్చింది.

"యెక్కడలేని మాటలు మాట్లాడుతున్నావ్!!"

మామూలు భూషణంగారికీ, ఛైర్మన్ భూషణంగారికీ తేడా అంచనా వేయలేక పోయాడు సుబ్బారావు. ఈ

మార్పును కాలానికి కట్టబెట్టి చూడటంలో అతనికి నమ్మకం లేదు. మనుష్యులు మారితే దానికి కాలం యెలా బాధ్యత వహిస్తుంది?

సుబ్బారావు ఓ మెట్టు దిగేడు. శ్రీమంతులాడయినా సరే బాపుల విషయమై ఆమోద ముద్రను మోసుకుపోవాలని అతని ఆశ. భూషణంగారి దృష్టిలో అది పేరాశ!!

"బాబుగారూ! పేదవారికి గుక్కెడు నీళ్లు కూడా కరువైపోతే యేమైపోతారు బాబూ! మీలాంటి వారు కనికరం చూపకపోతే మేమెం బ్రతగ్గలం చెప్పండి?" ఓ మెట్టు కాదు. చాలా మెట్లు కావాలని జారేడు సుబ్బారావు.

"అంటే జట్టూ, అందరూ అంటే కాళ్ళు! మీరిక్కడున్న చోటికి వెళ్ళండి. నేనొక్క బావి కూడా వేయించను." భూషణంగారి మాటల్లో కరకుదనం తొణికిసలాడింది.

సుబ్బారావులో సహనం పూర్తిగా చచ్చింది. హృదయం పూర్తిగా విసిగిపోతే బరి తెగిస్తుంది. అప్పుడు పేదవాడికి అసలు భయముండదు.

"అయ్యా! భూషణంగారూ! నమ్మినందుకు బాగా బుద్ధి వచ్చేలా చేశారు. మా లేబర్ పేట వాస్తవ్యులం పది వేల జన్మలకి మీకు ఋణపడి వుంటాం. మేం బ్రతుకుతున్నది మట్టికి పెంకల్లోనయినా మా మనసులకింకా మురికి పట్టలేదు. అంతస్థులకి అంతర్యాలకి సంబంధం లేదని చేసి చూపించారు. అన్ని రోజులూ మీవి కావని గుర్తుంచుకోండి. ఈ బీద ప్రజలు వచ్చే ఎన్నికల్లో కూడా మూర్ఖులుగా వుండరు. కళ్ళు బాగా తెరిచి చూచి మనుష్యుల నిజమైన రంగుల్ని కనుగొంటూ జాగ్రత్తగా పడుస్తాం. మరో తప్పటడుగు మా నుంచి మీరు ఆశిస్తే అది నూటికి నూరుపాళ్ళు పొరబాటే అవుతుంది." ఆవేశంలో మనసులో వున్నది కాస్తా బైటికి అనేసి, విసురుగా నడిచి వెళ్ళిపోయాడు సుబ్బారావు.

బురద పామనుకున్నది త్రాచు పాముగా మారిందేమిటా అని ఆయన ఆశ్చర్యం! అది కొద్దిసేపే!

* * *

"అయ్యగారొస్తున్నారు. తప్పుకోండ్రా."

భూషణంగార్ని అల్లంత దూరాన్ని చూడగానే జనం ఒక ప్రక్కకి తప్పుకున్నారు.

ఆయన బాగా వంగి ఒక గుడిసెలో ప్రవేశించారు. ఒంటరిగా కాదు. వెంట గంగులు బంటుగానే వున్నారు. అక్కడున్న గుంపులో కొంచెం "పెద్ద"గా చెలామణీ అవుతున్న పోలయ్య గబగబా ఓ మొక్కల పీట తెచ్చి వేశాడు. శుభ్రంగా తుడిచేశాడు తువ్వాలుతో "పరవాలేదు" అంటూనే కూర్చున్నారు చైర్మన్‌గారు.

"ఎలా వుంది సుబ్బారావుకి!"


"యిందాకటి దాక మాట లేదండి బాబూ! మీ కలవ కొద్దీ యింకా బతికున్నాడండి. కాళ్లు యిరిగి పోయాయి. పేణాలు నిల్చినాయి బాబూ! డాక్టరు బాబూ మాటి మందిచ్చి యెళ్ళేరండి. యిదాంక మనుసుల్లో కొచ్చి కాళ్ళ యేపు సూసుకుని కళ్లా నీళ్ళెట్టుకుని, కళ్లు మూసుకున్నాడు బాబూ. యే దుర్మార్గ పెదవులు చేసిన పనో కాని మీ పుణ్యమా అని పేణాలు నిల్చినయ్ బాబూ. యిప్పాంటి ఇమ్మన్నారండి డాక్టరు బాబు." పరిస్థితి వివరించాడు పోలయ్య.

"పాడు పోలయ్యా! మీరన్నా, సుబ్బారావన్నా నా కెంతో యిది. యెవరో కిరాతకులింత దుర్మార్గానికి ఒడిగట్టి వుంటారు. అన్నం పున్నెం యెరుగని మంచి మనిషిని కర్రల్తో బాదటానికి చేతులెలా వచ్చాయో! మీ కష్టాల్లో ఆదుకోక పోతే నాకు ఆత్మశాంతి కరువైపోతుంది. సుబ్బారావు పూర్తిగా కోలుకొనే వరకూ అయ్యే ఖర్చు నేను భరిస్తానని అతని భార్యతో చెప్పు వస్తా" కన్నీటిని కండువాతో తుడుచుకుంటూ రోడ్డుమీది కెళ్ళిపోయారు భూషణంగారు.

* * *

ఋతువులు క్రమ ప్రకారం మారుతున్నాయి. కాలచక్రం గిరగిరా తిరుగుతోంది. మిగతా ప్రపంచంతో సంబంధం లేదు దానికి.

తిరిగి ఎలక్షన్లొచ్చేయి. ఈ సారి భూషణంగారి అభ్యర్థికి, పైసా ఖర్చు లేకుండా బంపర్ మెజారిటీ




## రామయ తండ్రి

**శివాజి :**

పేరుకు నౌకరేగాని మా యింటి పెత్తనమంతా రామయ్యదే! రామయ్యకు ఆ స్థానం అషామాషీగా రాలేదు. పదేళ్ళ వయసులో పనివాడుగా వచ్చాడు. పెదేళ్ళ నన్ను ఆడిస్తూ పాడిస్తూ అమ్మకు పెద్దకొడుకయ్యాడు. అమ్మ పోయాక నా తల్లి తానే అయ్యాడు. అంతేకాదు. పెరుగుతున్న వయసుతోబాటు మనసు కూడా పెరగాలని మాటి మాటికీ హెచ్చరిస్తూ నాకు మార్గదర్శకుడయ్యాడు. ఆ మార్గమే నన్ను మా కమలను కలిపింది.

**కమల :**

చిన్నమే! కష్టాలే చుట్టాలుగా అనాథ శరణాలయమే ఇల్లుగా పెరిగిన నేను "ది గ్రేట్ లాయర్" మా శ్రీవారికి శ్రీమతిని కాగలిగానంటే అంతా మా రామయ్య చలవే! రామయ్య మంచితనాన్ని మొదటిసారి చెప్పింది మనుషులు కాదు మల్లెలు!

---

వచ్చింది లేబర్ పేటలో. మళ్ళీ ఆయనే ఛైర్మన్. మళ్ళీ అదే గతి. భూషణంగారి ముందుచూపు దీనికి కారణం. సుబ్బారావుని సృష్టి చేసినప్పుడు ఆయన చూపించిన దొంగ ప్రేమలో ఆ పిచ్చి ప్రజలు ముగ్ధులయిపోయారు.

కాని, ఒక్క "కుంటిసుబ్బారావు"కి తెల్సు అసలు సంగతి. ఛైర్మన్ పదవులు తనకట్లా చేరాయని. చెప్పే నమ్మరని తెల్సు సుబ్బారావుకు. అందుకే అతని దృష్టిలో వారంతా గొర్రెలు.

నాకు బాగా జ్ఞాపకం, అది మా మొదటిరాత్రి. మా వారి ఒళ్ళో కూర్చొని, మాటలు నేర్చిన ఆ కళ్ళలోకి మౌనంగా చూస్తూ తాంబూలం వారి నోటికి అందించాను. వారు సైకలా వుంటారు గాని అలాంటి సమయాల్లో మహా చిలిపి. ఉన్నట్టుండి ఒక చిన్న గమ్మత్తు చేశారు. ఆ అనుభూతినుండి తేరుకోక ముందే తలుపు తీసుకుని సరాసరి లోపలకొచ్చాడు రామయ్య. నాకు సిగ్గు ముంచుకొచ్చింది. 'సమయం సందర్భం లేకుండా ఏమిటతను? అనుకున్నాను చిరాగ్గా! రామయ్య బిడియపడుతూనే ఒక పొట్లం మావారి చేతికిచ్చి తుర్రుమన్నాడు. నా చిరాకంతా క్షణంలో మాయమైంది. పొట్లంనిండా అరవిరిసిన మల్లెలు! ప్రతి పువ్వులోనూ పువ్వులాంటి రామయ్య మనసే కనిపించింది. చెప్పాలంటే కోకొల్లలు.

**లక్ష్మి:**

అవునవును! అందుకేగా సిద్ధి చేసిన నేరాన్ని మా రామయ్య బావపై మోపి యింటినుండి బయటకు గెంటించి. అయిన వాళ్ళందర్నీ వదులుకొని అన్నీ మీరేనని నమ్ముకున్నందుకు తగ్గ శాస్తే చేశారు. అయినా ఒకర్నని యేం ప్రయోజనం! తప్పంతా బావదే. కాకపోతే - ఆశలన్నీ తనమీదే వుంచుకున్న నా మాటే పట్టించుకోకుండా తన జీవితం మీ కుటుంబానికి అంకితమై పోయిందంటాడా?

బావ కిష్టమని గుత్తి వంకాయ కూరజేసి.... పెట్టేందుకు బావ లేక, తినేందుకు మనసురాక. ఎన్ని సార్లలా వుండి పోయానో నాకు తెలుసు. ఏమైతేనేం నేను వెతుక్కుంటున్న బావ నన్ను వెతుక్కుంటూ వచ్చాడు. మేమిప్పుడు బావా మరదళ్ళం కాదు, భార్యా భర్తలం.

**రామయ్య :**

భార్యా భర్తలమైనంత మాత్రాన జరిగేదేముంది? నా గుండెల్లో గూడు కట్టుకున్న అశాంతి లక్ష్మి సుఖశాంతుల్ని కూడా దూరం చేసింది. మా దాంపత్యం మూణ్ణాళ్ళ ముచ్చటైంది. సంవత్సరం తిరక్కముందే నాకొక బుల్లిబాబును కానుకగా యిచ్చి లక్ష్మి దేవతల్లో కలిసిపోయింది. లక్ష్మితో పాటు నేను కూడా పోవాలనుకున్నాను. కాని, బాబు నా కాళ్ళకు బంధం వేశాడు. చేసేదేలేక బాబు నెత్తుకొని